Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లుగా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 89 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 02-4-2025 పేజీలు :6 వెల : 2/-

# భారత్‌లో ఇక భగభగలే..





సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట.

ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2-3 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ,

మిగతా 2లో

- ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర వడగాలులు..
- హెచ్చరించిన ఐఎండీ
- ప్రమాద ఘంటికలు మోగిస్తున్న నీటి నిల్వలు
- పెరగనున్న విద్యుత్ డిమాండ్



# అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపించింది

## - సునీతా విలియమ్స్

**హైదరాబాద్:** అంతరిక్షంలో దాదాపు తొమ్మిది నెలలు చిక్కుకుపోయి చివరికి భూమికి చేరుకున్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ సోమవారం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. తమ రోదసి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అడిగిన అనేక ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. 'అంతరిక్షం నుంచి భారత్ ఎలా కనిపించింది?' అని అడిగిన ప్రశ్నకు సునీతా 'భారత్ చాలా అద్భుతంగా కనిపించింది. మేము హిమాలయాల మీదుగా సాగిన ప్రతిసారి నా సహ వ్యోమగామి బుచ్ విల్మోర్ ఆ మంచుకొండల దృశ్యాలను కెమెరాలో బంధించేవారు. తూర్పు వైపు నుంచి గుజరాత్, ముంబై వంటి ప్రాంతాలను దాటుకుంటూ వెళుతున్నప్పుడు తీరం వెంబడి ఉండే మత్స్యకారుల పడవలు మాకు దారి చూపే దీపంలా(బీకన్) ఉపయోగపడేవి. ఇక మొత్తం భారత దేశం విషయానికి వస్తే, పెద్ద నగరాల నుంచి లైట్ల నెట్‌వర్క్, చిన్న నగరాల మీదుగా వెళుతున్నట్లు కనిపించేది. ఇక హిమాలయాల విషయం గురించి చెప్పాల్సివస్తే, భారత దేశంలోకి అడుగుపెడుతున్న ముందంజ (ఫోర్‌ఫ్రంట్) లా అద్భుతంగా ఉంటుంది' అని వివరించారు. ఇదివరలో స్క్వాడ్రన్ లీడర్ రాకేశ్ శర్మ సోవియట్ రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడు. అప్పట్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఆయనను, 'అక్కడి(అంతరిక్షం) నుంచి భారత్ ఎలా కనిపిస్తోంది?' అని అడిగినప్పుడు ఆయన, 'సారే జహాన్ సే అచ్ఛా' అని జవాబిచ్చారు. ఇప్పుడు సునీతా కూడా తనదైన రీతిలో అద్భుతంగా వివరించారు. ఇదిలావుండగా భారత్‌కు వచ్చే విషయాన్ని

మిగతా 2లో



# ఆ భూములను గుంజుకుంటున్నట్లు దుష్ప్రచారం

**హైదరాబాద్:** హెచ్‌సీయూ భూములపై దుష్ప్రచారం జరుగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై పలువురు మంత్రులతో కలిసి భట్టి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వర్సిటికి సంబంధించిన భూములపై చర్చ జరుగుతోందన్నారు. ఆ భూములను ప్రభుత్వం గుంజుకుంటున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. హెచ్‌సీయూకు సంబంధించి భూములను కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వర్సిటీ విద్యార్థులు అందోళనకు దిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రజాసంఘాల నేతలతో ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ సూచన మేరకు భూకేటాయింపులకు సంబంధించిన వివరాలను వారికి ఆయన అందజేశారు. అదే విధంగా రద్దు, చదును ప్రక్రియల గురించి వివరించారు. అంతకు ముందు భూముల వివాదంపై సీఎం మంత్రులతో భేటీ అయి చర్చించారు.

# మయన్మార్ భూకంపంలో మృతులు 2,719 మంది



**మయన్మార్ :** ఒక పక్క అంతర్యుద్ధం, మరో పక్క భారీ భూకంపంతో కుదేలవుతున్న మయన్మార్‌లో పరిస్థితి దారుణంగా ఉంది. దేశం అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. భూకంపం కారణంగా 2,719 మందికి పైగా చనిపోయారు. 4,521 మందికి పైగా గాయపడ్డారు. మరో 441 మంది జాడ తెలియడం లేదు. మయన్మార్ వ్యాప్తంగా దాదాపు 10 వేల భవనాలు నేలమట్టం అయ్యాయని చెబుతున్నారు. శిథిలాలకింద ఇంకా ఎంతమంది మరణించారో అనిభయపడుతున్నారు. మృత్యుంజ యులు.. భూకంపం కారణంగా కుప్పకూలిన భవనాల శిథిలాలనుంచి రిస్క్యూ బృందాలు పలువురిని రక్షిస్తున్నారు. మయన్మార్ రాజధానిలో శిథిలాల కింద నుంచి 63 ఏళ్ల మహిళను రక్షించారు. భారీ భూకంపం దేశాన్ని కుదిపేసిన 91 గంటలతర్వాత ఆ మహిళ సురక్షితంగా బయటపడింది. భూకంపం కారణంగా కూలిపోయిన అతి పెద్ద అపార్ట్ మెంట్ కాంప్లెక్స్ స్కై విల్లా శిథిలాల నుంచి చైనా రిస్క్యూ బృందం నలుగురిని రక్షించిందని మయన్మార్ సైనిక అధికార గ్లోబల్ న్యూ లైట్ ఆఫ్

మిగతా 2లో

# నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ : కెటిఆర్



**హైదరాబాద్:** హైడ్రా, మూసీ పేరుతో ప్రజల ఇండ్లు, హెచ్‌సియులో పక్షుల గూళ్లు..నోరున్న జనంపైకి బుల్డోజర్, నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. మూసీలో, హైడ్రాలో మూటల వేట- ఆఖరికి హెచ్‌సియులోనూ కాసుల వేట అని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై కెటిఆర్

మిగతా 2లో



# బాణసంచా గోడౌన్‌లో పేలుడు..18 మంది మృతి

**గుజరాత్ :** గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో మంగళవారం బాణసంచా గిడ్డంగిలో జరిగిన పేలుడు కారణంగా భవనం కూలిపోయి మంటలు చెలరేగడంతో 18 మంది మృతి చెందగా, ఐదుగురు గాయపడ్డారు. ఈ సంఘటన ఉదయం 9.45 గంటలకు దీసా పట్టణం సమీపంలోని పారిశ్రామిక వాడలో జరిగింది. పెద్ద ఎత్తున పేలుడు సంభవించడంతో భవనం శ్లాబ్ కూలిపోవడంతో 18 మంది చనిపోగా, ఐదుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. బాధితులంతా

మిగతా 2లో



# ప్రియాంక జీ..స్కూటీ ఎక్కడ..?:ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వడంపై ఘిబ్లీ ఇమేజ్‌తో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత వినూత్న రూపంలో ఇంస్టాగ్రామ్‌లో ప్రియాంక గాంధీని ప్రశ్నించారు. 'ప్రియాంక జీ, స్కూటీ ఎక్కడ..?' అంటూ ఇంస్టాగ్రామ్‌లో తాను స్కూటీ మీనియేచర్‌ని పట్టుకున్న ఘిబ్లీ ఇమేజ్‌ను ఎంఎల్‌సి కవిత పోస్ట్ చేశారు. తెలంగాణలో మహిళలపై వరుస నేరాలు, దాడులు, అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దేవాలయం వద్ద, హైదరాబాదులో జర్మన్ పర్యాటకురాలిపై జరిగిన అఘాయిత్యాలు ఆవేదన కలిగించాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదని తేటతెల్లమవుతున్నదని వ్యాఖ్యానించారు. మహిళలపై వరుస నేరాలు రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని సూచిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై 22 శాతం మేర నేరాలు పెరిగాయని అధికారిక గణాంకాలు చెబుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తూ ఏం సంకేతమిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దు నిద్ర వీడి రాష్ట్రంలో మహిళల భద్రతపై చర్యలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

# భారత్‌లో ఇక భగభగలే..

తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. ఏప్రిల్ – జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జారండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది.. వేసవిలో ఎయిర్ ఫ్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ఠ స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది. ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ఠ ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ (%జఔజ%) దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

# మయన్మార్ భూకంపంలో మృతులు 2,719 మంది

మయన్మార్ వెల్లడించింది. వారిలో ఐదేళ్ల చిన్నారి,ఓ గర్భిణీ స్త్రీ కుడా ఉన్నారట.60 గంటల పాటు శిథిలాలకింద ఉన్న వారిని రక్షించారు. ఇలాగే పలువురు మృత్యుంజయుల కోసం కూడా గాలిస్తున్నారు. ఇద్దరు టీనేజర్లు, ఒక భవనం శిథిలాలనుంచి బయటపడి, రిస్క్యూ టీమ్‌కు ఓ భవనం కింద తమ అమ్మమ్మ, తోబుట్టువులను గుర్తించినట్లు తెలుపడంతో వారినీ రిస్క్యూ టీమ్ రక్షించింది. మాండలేలో 403 మందిని రిస్క్యూ టీమ్ లురక్షించాయి. 259 మృతదేహాలను వెలికి తీసినట్లు అగ్నిమాపక శాఖ తెలిపింది. ఒక బౌద్ధ మఠం కూలిపోవడంతో అక్కడ మతపరమైన పరీక్షలు రాస్తున్న 50 మందికి పైగా బౌద్ధ సన్యాసులు చనిపోయారు.మరో 150 మంది శిథిలాల కింద సమాధి అయ్యారని భావిస్తున్నారు. భారతదేశం, రష్యా, చైనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, పలు ఆగ్నేయాసియా దేశాల నుంచి అంతర్జాతీయరిస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. అమెరికా కూడా ఓ బృందాన్ని పంపినట్లు ప్రకటించింది. ఇంకా వారు మయన్మార్ చేరుకోవలసిఉంది.ఇప్పటికే భారతదేశంతో పాటు పలు దేశాలనుంచి ఆహారం, మందులు, ఇతర సహాయక సామగ్రి సాయంగా అందుతున్నాయి. పలు అంతర్జాతీయ దేశాలు మిలియన్ల కొద్దీ సహాయాన్ని అందించేందుకు ముందుకు వస్తున్నాయి. మయన్మార్ లో భారీ భూ కంపానికి ముందే చెలరేగిన అంతర్యుద్ధం కారణంగా 30 లక్షల మందికి పైగా నిరాశ్రయుల య్యారు. భూకంప కారణంగా దాదాపు 2 కోట్ల మంది సహాయం అవసరమైన పరిస్థితుల్లో ఉన్నారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. మయన్మార్ రాజధాని, రెండో అతిపెద్ద నగరం లో ఇళ్లు కుప్పకూలడంతో లక్షలాదిమంది రోడ్ల పై గడుపుతున్నారు. వారికి ఆహారం, మంచినీరు , మందులు కొరత ఉంది.ప్రాథమిక వైద్యం, ప్రామాణిక టీకాలు లేకపోవడం, పారిశుధ్యం లోపించడంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల సంస్థ హెచ్చరించింది.వేలాది మందిని రద్దీగా ఉండే ఆశ్రయాలకు తరలిస్తున్నారు.లక్షలాది మంది ఒక్కో ప్రాంతంలో ఉండడం వల్ల , వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్య బృందాలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుతం మండిపోతున్న ఎండలతో జనం అల్లాడు తున్నారు. త్వరలోవర్షా కాలం రానున్నది ఈ నేపథ్యంలో లక్షలాది మందికి ఆశ్రయం కల్పించడం పెద్ద సమస్యగా మారింది.మయన్మార్ లో అంతర్యుద్ధం కారణంగా విపత్తు సహాయం మరింత కష్టతరం అవుతోంది. 2021లో మయన్మార్ సైన్యం ఆంగ్ సాన్ సూకీ ఆధ్వర్యంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. సైన్యానికి తీవ్రమైన ప్రతిఘటన ఎదురు కాగా, అంతర్యుద్ధం మరింత తీవ్రమైంది. భూకంపం కారణంగా దేశం తీవ్ర సంక్షోభాన్నిఎదుర్కొంటుంటే, భూకంప బాధితులకు మానవతా సహాయం నేరుగా అందేలా అంతర్జాతీయ కమ్యూనిటీ చూసుకోవాలని, 2021లో పదవికోల్పోయిన ప్రజాప్రతినిధుల కూటమి పిలుపునిచ్చింది. మానవతా సహాయాన్ని సైనిక జుంటా కబళించకుండా చూడాలని, వారి ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.


# నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్:కెటిఆర్

ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. పంటలు ఎండుతున్నాయి నీళ్లు లేవంటూ రైతుల గోస,- అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బలకు వన్యప్రాణాల హాహాకారాలు, చదువులు చెప్పే చోట విధ్వంసం %-% విలువగల భూములపై వికృత క్రీడ అని మండిపడ్డారు. ప్రజలను పాలించే నాయకుడివా భూములు చెరబట్టే రియల్ ఎస్టేట్ బ్రోకర్వా..? అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. అప్పుడు ఫుట్‌బాల్‌తో నీకు ఆటవిడుపు.. ఇప్పుడు మూగజీవాల ప్రాణాలతో, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా..? అని అడిగారు. ఇది ప్రజాపాలన కాదు%ొ%ప్రజలను హింసించే పాలన అని, ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం అని వ్యాఖ్యానించారు. మొదట పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారు, ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని పేర్కొన్నారు. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నడుపుతున్నది ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా%ొ% ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధివా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్వా..? అని ప్రశ్నించారు. విధ్వంసం ఒక్కటే సిఎం ఎజెండా అని, ఖజానాకు కాసులు నింపుకోవడమే ఆయన లక్ష్యం అని పేర్కొన్నారు. సెలవు దినాల్లో, అర్ధరాత్రి బుల్డోజర్లు ఎందుకు నడుస్తున్నాయి రేవంత్ రెడ్డి..? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. కోర్టులు అంటే సిఎంకు ఎందుకు అంత భయం, హెచ్‌సియు భూముల వెనుక ఆయన దాస్తున్న నిజం ఏమిటి..? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# రక్తాన్ని పెంచే ఇనుము సులభంగా శరీరానికి చేరాలంటే...

ఆడపిల్లల్లో రక్తహీనత అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎదిగే వయసులో సరైన పోషకాలు అందకపోతే తరువాత రకరకాల సమస్యలు వస్తాయి. ఆడపిల్లలకు రక్తవృద్ధిని పెంచే ఇనుము ఉండే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. అయితే చాలా సందర్భాల్లో ఇనుము ఎక్కువగా లభించే బీట్‌రూట్లు, చిక్కుళ్లను తరచూ తీసుకున్నా రక్తవృద్ధి కనిపించదు. ఇందుకు కారణం చిన్న పొరపాట్లే. అందుకే...

- సాధారణంగా చిక్కుళ్ల వంటి కూరగాయల కన్నా చేపలు, ఇతర మాంసాహారం ద్వారా లభించే ఇనుమును మన శరీరం చాలా త్వరగా, ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి కూరగాయలతో పాటు కొద్ది మాంసాహారాన్ని కూడా తీసుకుంటే ఇనుము శోషణ బాగుంటుంది.
- కూరగాయల నుంచి శరీరానికి ఇనుము సులభంగా చేరాలంటే




వీటితో పాటు విటమిన్-సి లభించే నారింజ, బత్తాయి, టొమాటో వంటి సిట్రస్ పండ్లు కూడా తీసుకోవాలి. సిట్రస్ ఫలాలు ఇనుము శోషణను వేగవంతం చేస్తాయి. భోజనం కాగానే ఈ పండు తీసుకుంటే బావుంటుంది.
- గోధుమ అన్నం, వరి, జొన్నలు, సజ్జలు, చింతపండు వంటి వాటిలో ఉండే టానిన్లు ఆకుకూరల నుంచి లభించే ఇనుము శరీరానికి చేరకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఆకుకూరలను పైవాటితో కలిపి తీసుకోకూడదు.
- అల్పాహారం లేదా భోజనం చేయగానే టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. కాని ఇవి ఇనుమును శరీరం గ్రహించకుండా ఆటంకపరుస్తాయి. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం మంచిది.

## అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపించింది: సునీతా విలియమ్స్

సునీతా విలియమ్స్ ప్రస్తావించారు. 'భారత్ నా తండ్రి పుట్టిన దేశం. భారత్‌కు రావాలని ఉంది. అక్కడి నా బంధువులు, ప్రజలతో ముచ్చటించాలని, అంతరిక్ష అనుభవాలను వారితో పంచుకోవాలని ఉంది' అన్నారు. సునీత తండ్రి దీపక్ పాండ్య గుజరాత్ నుంచి 1958లో అమెరికాకు వెళ్లారు. ఓహియోలోని క్లీవ్‌ల్యాండ్‌లో ఇంటర్న్‌షిప్, మెడిసిన్‌లో ట్రయినింగ్ చేశారు. అక్కడే ఉర్సలిన్ బోన్నీ పాండ్యను 1965 సెప్టెంబర్ 19న వివాహం చేసుకున్నారు.వారికి ముగ్గురు సంతానం. సునీత వారి చిన్న కూతురు.

## బాణసంచా గోడౌన్‌లో పేలుడు..18 మంది మృతి

మధ్యప్రదేశ్‌కు చెందిన శ్రామికులు. అది టపాసుల గిడ్డంగే తప్ప తయారుచేసే పరిశ్రమ కాదని పోలీసులు తెలిపారు. కాగా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఇదిలావుండగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కార్మికుల అకాల మృతిపై ఆవేదన వ్యక్తం చేశారు.గుజరాత్ అధికారులతో నిరంతర సంప్రదింపుల్లో ఉన్నామన్నారు. బాధితులకు అన్ని విధాల సాయపడుతామని కూడా అన్నారు.

## రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే చేతలు హీనంగా ఉన్నాయి:హరీష్‌రావు




రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని మండిపడ్డారు. మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారని, మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైందని అన్నారు. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు అంటూ సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతు భరోసా అమలుపై మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి వైఖరి పట్ల హరీష్ రావు ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకిస్తమన్నరు, ఇవ్వలేదు%ొ%సంక్రాంతికి ఇస్తమన్నరు, ఇవ్వలేదు%ొ%ఉగాదికి ఇస్తామని ఊరించి రైతుల్ని ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేదు అనుభవాన్ని మిగిల్చింది అని మండిపడ్డారు. కెసిఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని, రుణమాఫీని దారుణ వంచనగా మార్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు అని, డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది అని, ఎక్కడిక్కడ నిలదీస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుందని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!

**బ్రెయిన్ ట్యూమర్...**

తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.



మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్‌డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.

**లక్షణాలు...**

మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది. పెరిటల్ లోబ్‌లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్‌లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది. ఆక్సిపీటల్ లోబ్‌లో కణితి ఉంటే దృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు.

మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).


**చికిత్స...**

ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్‌లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్‌తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్-సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్‌కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది. కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

**స్టీరియోటాక్టిక్ బయాప్సీ...**

పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.

స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు. సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్‌వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.



**కారణాలు...**

డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్‌హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.

**వంశపారంపర్య కారణాలు** – న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సిండ్రోమ్ లాంటివి తీవ్రమైన గాయాలు (ట్రామా)

**ఆధునిక సర్జరీలు**

**మైక్రోస్కోపిక్ సర్జరీ** – మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్‌గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

**ఎండోస్కోపిక్ సర్జరీలు** – పిట్యుటరీ కణితులకు ముక్కులో నుంచి వెళ్లి కణితి తీస్తారు.

**అల్ట్రాసోనిక్ యాస్పిరేటర్**

**ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ** – సర్జరీ తరువాత ఆపరేషన్ బెడ్ మీదనే ఎంఆర్ఐ చేసి ఇంకా ఎంత ట్యూమర్ తీయాలి అనేది చూసుకోవచ్చు. రికరెన్సీ తగ్గించొచ్చు.

**న్యూరో నావిగేషన్** – తలపై ప్రోబ్ పెట్టగానే ట్యూమర్ ఏ భాగంలో ఉందో చూపిస్తుంది. కాబట్టి ట్యూమర్ ఉన్న భాగంలోనే కట్ చేసి ఆపరేషన్ చేయొచ్చు. మొత్తం ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు.


**సర్జరీ తరువాత...**

బయాప్సీలో కణితి బినైన్ దా, క్యాన్సర్‌దా అనేది తెలిసిపోతుంది. బినైన్ ట్యూమర్ అయితే 6 నెలలకు ఒకసారి ఫాలోఅప్‌కు రమ్మంటారు. క్యాన్సర్ కణితి అయితే రేడియేషన్, కీమోథెరపీ కోసం క్యాన్సర్ స్పెషలిస్టు దగ్గరికి పంపిస్తారు.

సత్యమేవ జయతే



## క్రికెట్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు



సత్యమేవ జయతే//గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్దొడ్డి గ్రామంలో తిక్క తాత జాతర మరియు ఉగాది పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు అంతక ముందు,బిబాసు శ్యామల ను గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు ఉద్యమ నాయకులు మోనేష్ , తిరుమల్,కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు....

## ఢిల్లీ లో మల్లికార్జున ఖర్గేను కలిసిన ఎమ్మెల్యేలు....




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారిని సహచర ఎమ్మెల్యేలతో మర్యాదపూర్వకంగా కలిసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బి. మ్ ఆర్
కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి కేబినెట్‌లో ప్రాతినిథ్యం కల్పించాలని కోరుతూ ఖర్గే గారికి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యేలు..
కలిసిన వారిలో ఎమ్మెల్యేలు టీ. రాంమోహన్ రెడ్డి మల్ రెడ్డి రంగారెడ్డి , కాలే యాదయ్య , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బిఎస్కే గద్వాల టెన్నిస్ లీగ్ టోర్నమెంట్ జెర్సీ లను ఆవిష్కరణ



సత్యమేవ జయతి // జోగులాంబ గద్వాలజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య...మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్...జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు బిఎస్కే గద్వాల టెన్నిస్ లీగ్ టోర్నమెంట్ బ్రోచర్ లను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య...మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ నిర్వహకులతో కలిసి జెర్సీ లను ఆవిష్కరణ చేశారు....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిర్వాహకులు తదితరులు ఉన్నారు

## ఊర్కొండపేట గ్యాంగ్ రేప్ ఘటన.. నిందితులకు కఠిన శిక్షపడేలా చేస్తామన్న ఐజీ



సత్యమేవ జయతే - నాగర్‌కర్నూల్
నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా లోని ఊర్కొండపేట కు దైవదర్శనం కోసం వచ్చిన మహిళను మూడు గంటలపాటు హింసించి, సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో అత్యాచార ఘటనాస్థలిని మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కేసుకు సంబంధించిన పలు విషయాలను వెల్లడించారు. మహిళను మూడు గంటలపాటు హింసించి సామూహిక అత్యాచారానికి పాల్పడటం అమానుషమని ఐజీ అన్నారు. ఈ కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. మహిళ ఒంటరిగా రావడాన్ని నిందితులు అదునుగా తీసుకున్నారని, వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఐజీ అన్నారు.అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ జరిపిస్తామని ఐజీ చెప్పారు. నిందితులపై గతంలో కూడా బెదిరించి దోపిడీలకు పాల్పడినట్లు కేసులున్నాయని తెలిపారు. పార్కులకు వచ్చే మైనర్లను బెదిరించి డబ్బులు లాక్కునేవారని దర్యాప్తులో తెలిసిందని అన్నారు. ఎవరెవరి వద్ద నుంచి నిందితులు డబ్బులు లాక్కున్నారనే వివరాలను కూడా సేకరిస్తామని చెప్పారు. జాతరలు జరిగే ఆలయాల వద్ద గస్తీ పెంచుతామని ఐజీ తెలిపారు.

# గద్వాల కోట చారిత్రక కట్టడాలను రక్షించి, భవిష్యత్ తరాలకు అందించాలి

### గద్వాల ఘనకీర్తిని నేడు కబ్జాలతో కొందరు అప్రతిష్టపాలు చేస్తున్నారు

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన గద్వాల మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలి



సత్యమేవ జయతి // జోగులాంబ గద్వాల
మాజీ మున్సిపాల్ చైర్మన్ యెక్క కట్టడాలు, ఆస్తుల పై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్
గద్వాల చారిత్రక కట్టడాలను కోట బావులను స్థలాలను కబ్జాలకు, ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాలని, కొత్తబావిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గద్వాల జిల్లా సమితి డిమాండ్ చేసింది.
గద్వాల చారిత్రక కట్టడాలు స్థలాలు బావులు కబ్జాలకు గురవుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపాలిటీ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు డిమాండ్ చేశారు.
మంగళవారం నాడు ఉదయం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ కబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ స్థలాలను బావులను కొల్లగొడుతున్న మాజీ మున్సిపాల్ చైర్మన్ వేణుగోపాల్ పై సమగ్ర విచారణ దర్యాప్తు చేసి నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని కోరారు.
ఎవరైనా ఫేక్ డాక్యుమెంట్స్ తో కొత్త బావి ఇతర స్థలాల విషయంలో తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించాల్సిన అవసరం లేదని అన్నారు

రాజులు నిర్మించిన కోట, చారిత్రక కట్టడాలతో మంచి పేరు గద్వాలకు వచ్చిందని వాటి రక్షణకు పునర్నిర్మాణం కొరకు పురావస్తు శాఖ, ప్రభుత్వం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భవిషత్ లో ఎలాంటి సంఘటనలు జరిగిన అధికారులకు నాయకులకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %గా×ాఖీ% రాష్ట్ర మాజీ కార్యదర్శి డి రాము, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్కూర్ రంగన్న, సిపిఐ మండల నాయకులు ఖాసీం,%గా×ఖీ% జిల్లా అధ్యక్షులు బి పరమేష్, నాయకులు వెంకటన్న, గంగాధర్, కృష్ణ, కిరణ్ కుమార్ తదితులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ వద్ద విద్యార్థుల ఆందోళన.. పరిస్థితి ఉద్రిక్తం



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ నెల 4 నుంచి ది ఎర్త్ సెంటర్‌లో విత్తన పండుగ



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ఆధ్వర్యంలో భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సహకారంతో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు కడ్తాల్ మండలం, అన్మాస్పల్లి గ్రామంలోని ది ఎర్త్ సెంటర్‌లో విత్తన పండుగ పేరుతో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ సీనియర్ సలహాదారులు ఆర్. దిలీప్ రెడ్డి తెలిపారు.
సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సహజ సమృద్ధి వ్యవస్థాపకులు కృష్ణ ప్రసాద్, ప్రజా విధాన నిపుణుడు ప్రొఫెసర్ దొంతి నర్సింహా రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మా రెడ్డితో కలిసి వివరాల వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి సారిగా నిర్వహిస్తున్న ఈ విత్తన పండుగలో 50 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సేంద్రియ విత్తనాలను, వంగడాలను ప్రదర్శిస్తామని తెలిపారు.

# మహనీయుల స్ఫూర్తి ప్రజలకు చేరేలా కృషి చేయాలి : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సత్యమేవ జయతే - సికింద్రాబాద్
సికింద్రాబాద్ : సీతాఫలమండీలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ నాయకుడు గరికపాటి చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ ప్రతినిధులు పద్మారావు గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా
క ే ల ు స ి ు క ే ు న ా ౖ ర ే ు .
వారిని పద్మారావు గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహనీయుల స్ఫూర్తి ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. అణగారిన వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తమ ప్రయత్నాలు అందరికి చేర్చడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ పేదల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు గడ్డం ప్రసాద్, చలపతి, గిరి, కృష్ణ, లలిత, రాజేశ్వర్ రావు, గోవర్ధన్, విద్య తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో దారుణం.. జర్మనీ యువతిపై క్యాబ్ డ్రైవర్ల లైంగిక దాడి..




సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటు చేసుకున్నది. స్వదేశానికి వెళ్లేందుకు బయలుదేరిన జర్మనీ యువతికి లిఫ్ట్ ఇస్తామంటూ క్యాబ్ డ్రైవర్లు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. జర్మనీకి చెందిన ఓ యువతి శుభ కార్యానికి హాజరయ్యేందుకు మార్చి 4న నగరానికి వచ్చింది. అప్పటి నుంచి నగరంలోనే ఉన్న యువతి.. మార్చి 31న జర్మనీ వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. అదే రోజు రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేందుకు మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండమల్లమ్మ క్రాస్ రోడ్‌లో క్యాబ్ కోసం ఎదురు చూస్తుంది.
అదే సమయంలో అక్కడకు చేరుకున్న ఓ క్యాబ్ డ్రైవర్ ఎయిర్ పోర్ట్ వరకు లిఫ్ట్ ఇస్తానని చెప్పి కారులో యువతిని ఎక్కించుకున్నాడు. అప్పటికే కారులో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ఎయిర్ పోర్ట్‌కి వెళ్లేదారిలో మధ్యలో కారు నిలిపి వేసి యువతిపై ముగ్గురు లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం యువతికి అక్కడే వదిలేసి దుండగులు పారిపోయారు. బాధితురాలు స్థానికుల సహాయంతో పహాడిషరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు సీసీ కెమెరాల్లో నమోదైన విజువల్స్ ద్వారా క్యాబ్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమం నాటి రైల్ రోకో ఘటన.. కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమం సందర్భంగా చేసిన రైల్‌రోకో ఘటనకు సంబంధించి నమోదైన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. 2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్‌రోకో చేపట్టారు. ఆ సమయంలో కేసు నమోదు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. ఈ కేసు ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసీఆర్ పిలుపు మేరకే రైల్‌రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే రైల్‌రోకో జరిగిన సమయంలో అక్కడ కేసీఆర్ లేరని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న న్యాయస్థానం ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## విద్యార్థిని తండ్రితో వివాహేతర బంధం.. డబ్బుల కోసం డిమాండ్.. టీచర్ అరెస్ట్..!



సత్యమేవ జయతే - బెంగళూరు
బెంగళూరు : ఆమె ఒక టీచర్..! విద్యార్థులకు చదువు, సంస్కారం నేర్పాల్సిన వ్యక్తి..! కానీ ఆమెనే సంస్కారం మరిచింది..! విద్యార్థిని తండ్రితో వివాహేతర సంబంధం పెట్టుకుంది..! ఆపై అతడి నుంచి డబ్బు గుంజింది..! ఇంకా డబ్బు కావాలని డిమాండ్ చేయడంతో అతడు ఆమెను దూరం పెట్టాడు..! కానీ ఆమె మాత్రం అతడిని వదల్లేదు..! రూ.20 లక్షలు ఇవ్వకపోతే తనతో గడిపిన ఫొటోలు, వీడియోలను అతడి కుటుంబసభ్యులకు పంపుతానని బ్లాక్ మెయిల్ చేసింది. అతడు పోలీసులను ఆశ్రయించడంతో కటకటాలపాలైంది.
వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరులోని ఓ పాఠశాలలో శ్రీదేవి రుదగి అనే మహిళ టీచర్‌గా పనిచేస్తోంది. అదే ఏరియాలో భార్య ముగ్గురు ఆడపిల్లలతో నివాసం ఉంటున్న ఓ వ్యాపారి సతీష్ తన ఐదేళ్ల చిన్న కుమార్తెను స్కూల్లో వేయడానికి అక్కడికి వెళ్లాడు. ఈ సందర్భంగా రుదగికి, వ్యాపారి సతీష్‌కు మధ్య పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా వివాహేతర బంధానికి దారితీసింది.
ఆ బంధాన్ని ఆసరాగా చేసుకుని సతీష్ నుంచి రుదగి రూ.4 లక్షలు వసూలు చేసింది. ఇంకా డబ్బులు అడుగుతుండటంతో అతడు ఆమెను దూరం పెట్టాడు. దాంతో రుదగి గణేశ్ కాలే (38), సాగర్ (28) సాయంతో సతీష్‌పై ఒత్తిడి పెంచింది. రూ.20 లక్షలు ఇవ్వకపోతే తనతో ప్రైవేటుగా గడిపిన వీడియోలు, ఫొటోలను అతడి భార్యకు పంపుతానని బెదిరించింది. దాంతో సతీష్ తన కుటుంబాన్ని గుజరాత్‌కు మార్చాలని నిర్ణయించుకున్నాడు.
అందుకోసం టీసీ తీసుకునేందుకు స్కూల్‌కు వెళ్లాడు. అది అతడి పాలిట పీడకలగా మారింది. సతీష్ టీసీ కోసం రుదగి దగ్గరికి వెళ్లేసరికే గణేశ్ కాలే, సాగర్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా తన దగ్గరున్న వీడియోలు, ఫొటోలను రుదగి.. సతీష్‌కు చూపించింది. రూ.20 లక్షలు ఇస్తావా.. లేదంటే వీడియోలను మీ ఇంట్లో వాళ్లకు పంపాలా అని బ్లాక్ మెయిల్ చేసింది. దాంతో భయపడిపోయిన సతీష్ రూ.15 లక్షలు ఇస్తానని ఒప్పుకుని బయటికి వచ్చాడు.
ఆ తర్వాత డబ్బులు ఇవ్వకపోవడంతో రుదగి నుంచి ఫోన్‌లు ఎక్కువయ్యాయి. వీడియోలో మీ భార్యకు పంపుతానంటూ నిత్యం బెదిరించసాగింది. దాంతో విసిగిపోయిన సతీష్ పోలీసులను ఆశ్రయించాడు. విషయం అంతా తెలుసుకున్న పోలీసులు రుదగిని, ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తహశీల్దార్ ఫర్విన్ షేక్





సత్యమేవ జయతే/హత్నూర:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రమైన హత్నూర లో తహశీల్దార్ ఫర్విన్ షేక్ మంగళవారం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాల ప్రారంభించినప్పటికీ ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందాలనే ఉద్దేశంతో ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ లో ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడని పథకాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంకటేష్, పెంటయ్య,రేషన్ డీలర్లు బేగరి మల్లేశం, నర్సింలు, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతేబినారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని 3వ వార్డులో ఈరోజు రేషన్ డీలర్ సత్యం సెట్ రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కికరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోకసరి రుజువైందనీ ఎమ్మెల్యే అన్నారు దేశంలో ఏ రాష్ట్రం కానీ ఏ పార్టీ గాని చేయని ఒక గొప్ప నిర్ణయం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని ఎమ్మెల్యే అన్నారు పేద ప్రజల కష్టాలు తెలిసిన పార్టీగా పేదలకు ఏది అవసరం ఉందో తెలిసిన పార్టీగా పేదలకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకటిగా నెరవేర్చుకుంటూ ఎంత కష్టమైనా పేద ప్రజల కోసం ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మాయ మాటలు చెప్పే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేదని ఎమ్మెల్యే అన్నారు.గతంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కేవలం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గాని నాయకుల యొక్క ఇండ్ల ముందలనే సిసి రోడ్లు కానీ సిసి మురికి కాలువలు వేసుకున్నారు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలతో తేడా లేకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఎక్కడైతే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో మొదట అక్కడనే సిసి రోడ్లు గాని సిసి మురికి కాలువలు గాని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు
అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలు మరియు మహిళా సోదరీమణులు ఎంతో సంతోషంతో ఏ ప్రభుత్వం చేయని పనిని మీరు చేసి దాని కుడి సన్న బియ్యం తినే ఈ రోజుల్లో ఒక బీదవాడికి సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీకి మరియు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ , తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ కౌన్సిలర్లు హనుమా%శీ%డ్లు, నర్సింలు,డిప్యూటీ తహసిల్దార్ రాజు పాటిల్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ ఆలీ ,కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి,సత్యం సెట్,నర్సింలు సెట్, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు .

## అంతరిక్షం నుంచి భారత్ చాలా అద్భుతంగా ఉంది వ్యోమగామి సునీతా



సత్యమేవజయతేబితెలంగాణ అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా ఉందని సుదీర్ఘకాలం స్పేస్లో గడిపి ఇటీవలే భూమిపైకి వచ్చిన నాసా వ్యోమగామి సునీత విలియమ్స్ తెలిపారు. తాను, విల్మోర్ హిమాలయాల మీదుగా వెళ్లినప్పుడు మంచి ఫొటోలు తీసినట్లు చెప్పారు. త్వరలో నాసా చేపట్టబోయే మిషన్లో ఇండియన్ ఎయిరో ఫోర్స్ పైలట్ శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లనుండటం మంచి పరిణామమని పేర్కొ

## జ్వాలాముఖి ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు




సత్యమేవజయతేబినారాయణఖేడ్కంగ్టి మండలం ఎడ్లరేగడి తండాలో జ్వాలాముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ సర్పంచ్లు బలరాం, ప్రకాష్, రాజేందర్, మాజీ ఎంపీటీసీ అంబాజీరావు, నాయకులు సాయ గౌడ్, సంగప్ప, రైల నాయక్, భీమ్ సింగ్, శంకర్, అంత్య నాయక్, బన్సీలాల్ ఉన్నారు.

## మా పాఠశాలల్లో విద్యార్థులకు తమిళం, తెలుగు భాషలను బోధిస్తున్నాం : యూపీ సీఎం




సత్యమేవ జయతే - ఉత్తరప్రదేశ్ ఉత్తరప్రదేశ్ : జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య గతకొన్ని రోజులుగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. దక్షిణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడం ఏంటని ప్రశ్నిస్తోంది. ఈ వ్యవహారంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తాజాగా స్పందించారు. యూపీలోని పాఠశాలల్లో విద్యార్థులకు తమిళం, తెలుగుతోపాటు పలు రాష్ట్రాల అధికారిక భాషలను బోధిస్తున్నట్లు చెప్పారు.
ఈ మేరకు తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసమే త్రిభాషా విధానంపై వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. 'ఉత్తరప్రదేశ్‌లోని పాఠశాలల్లో విద్యార్థులకు తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నాం. దీని కారణంగా మా రాష్ట్రం ఏమైనా చిన్నదైపోతుందా..? దీనివల్ల రాష్ట్రంలో కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలను సృష్టించగలుగుతున్నాం. కొందరు స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాషా విధానంపై వివాదాలు సృష్టిస్తున్నారు. ఇది యువత ఉపాధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తుంది' అని యోగి అన్నారు.
సీఎం యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. ఈ మేరకు 'స్టాప్ హిందీ ఇంపోజిషన్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'యూపీ ప్రభుత్వం తమ పాఠశాలల్లో తమిళంలో పాఠాలు చెప్పేందుకు ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారనే వివరాలను ఇస్తుందా..? తమిళ భాషను నేర్చుకునేందుకు ఎంత మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు..?' అని ఆయన ప్రశ్నించారు. తమిళనాడులోని విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా కార్తీ పేర్కొన్నారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి భారీగా ఆదాయం.. నాలుగు వారాల్లో రూ.6.09కోట్లు..!



సత్యమేవ జయతే - శ్రీశైలం
శ్రీశైలం : శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భారీగా ఆదాయం సమకూరింది. స్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలతో పాటు పరివార దేవాలయాల్లో హుండీలను లెక్కించినట్లు అధికారులు తెలిపారు. దాదాపు నాలుగు వారాల్లోనే రూ.6,09,05,947 నగదు హుండీ ద్వారా ఆదాయం వచ్చింది. ఈ ఆదాయాన్ని గత 27 రోజుల్లో స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్లు ఈవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. హుండీల్లో నగదుతో పాటు 200 గ్రాములకుపైగా బంగారం, 6 కేజీలకుపైగా వెండి కానుకల రూపంలో వచ్చిందని చెప్పారు. అలాగే 900 యూఎస్ డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 15 మలేషియా రంగిట్స్, 30 ఆస్ట్రేలియా డాలర్లు, 20 యూకే పౌండ్స్, 810 యుఏఈ దిర్హమ్స్, 250 మెక్సికో పీసో, 130 కెనడా డాలర్స్‌తో పాటు పలుదేశాలకు చెందిన విదేశీ కరెన్సీ వచ్చినట్లు తెలిపారు.
పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘా మధ్య హుండీలను లెక్కించినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఈవో ఆర్ రమణమ్మ, వివిధ విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొన్నారు. మార్చి నెలాఖరులో శ్రీశైల క్షేత్రంలో ఐదురోజుల పాటు ఉగాది ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. కర్నాటక, మహారాష్ట్రతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవాలకు వారం రోజుల ముందు నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఏప్రిల్ 6న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం.. 7న శ్రీరామపట్టాభిషేకం



సత్యమేవ జయతే - తిరుపతి తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 6వ తేదీన శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని టీటీడీ అధికారులు వివరించారు. ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తమన్నారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ , రాత్రి 9 నుంచి 10 గంటల వరకు నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నామని వివరించారు. ఏప్రిల్ 7న శ్రీ రామ పట్టాభిషేకాన్ని రాత్రి 8 నుంచి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు.

## ఎడిటోరియల్

# వసుధైక కుటుంబానికి ప్రతీక భూటాన్

%అది భూటాన్ దేశం. పర్వతాలు, కొండలతో కూడిన సుందర మైన దేశం. లోతైన లోయలు, ఆకాశాన్ని తాకే పైన్ వృక్షాలు, స్వచ్ఛందంగా ప్రవహించే నదీనదాలు, రంగురంగుల పూలు, రకరకాల పక్షులు. అంతకన్నా మౌనంగా పలకరించే మనసు కలిగిన మనుషులు, ఇంకా ఎన్నో విశేషాలు ఆ దేశం నిండా మనకు కనపడతాయి. వినపడతాయి. ఆ దేశంలో మానవతా విలువలు ప్రతి ప్రదేశంలో, ప్రతి మదిలో దర్శనమిస్తాయి. అటువంటి ప్రదేశమే భూటాన్ రాజధాని థింపూ నగరంలో ఉన్న కింగ్ మెమోరియల్. అది ఆ దేశంలోని మత సాంప్రదాయాలకు నెలవు. అది భూటాన్ మూడో రాజు జిగ్మేదొర్జి వాంగ్ చుక్ స్మారకార్థం ఆయన తల్లి పుంట్సో చోడన్ నిర్మించిన కట్టడం.దీనిని టిబెటన్ ఆర్కిటెక్చర్ సాంప్రదాయంలో నిర్మించారు. దీని నిర్మాణ కౌశలం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. వీటన్నిటి కన్నా మించి, ఈ ప్రదేశానికి మరొక ప్రత్యేకత ఉన్నది. ఇది మానవత కొలువుండే పవిత్ర ప్రదేశం. దీనిని నేను మొదటి సారిగా చూసినపుడు మతం, ఇతర సాంప్రదాయాలు మాత్రమే అర్థమయ్యాయి. కానీ అంతకన్నా మించి ఒక అద్భుతమైన మానవీయ ప్రదేశం అని తెలిసి ఇటువంటి ప్రదేశం మరెక్కడా నేను చూడకపోవడం ఆశ్చర్యంగా కనిపించింది.ఇక్కడ వందల మంది వృద్ధులు, ఉద్యోగ విరమణ చేసిన వాళ్ళు కనిపిస్తారు. దీనిని చూస్తే మనం అనాధలు అందరూ ఇక్కడ ఉంటారేమో అనే భ్రమ కలుగుతుంది. ఈ ప్రదేశాన్ని సందర్శించే పర్యటకులు ఇచ్చే దానాల కోసం ఇక్కడ ఉండే బిచ్చగాళ్లమో అనుకునే ప్రమాదమంది. ఈ దేశంలో బిచ్చగాళ్ళు అనే పదం లేదని తెలిసిన తర్వాత దీని గురించి తెలుసుకోవాలనే ఉత్సాహం పెరిగింది.ఇది మూడవ రాజు స్మారకార్థం ఏర్పడిన కట్టడం. అయితే ఇది ఒక విశేషమై కలయికకు కేంద్రమైంది. ఇక్కడ చేరుతున్న వృద్ధులు, ఇతర పెద్దలు దిక్కులేని అనాధలు కాదు. అందరూ చాలా సంతోషంగా కుటుంబాలతో ఉంటున్న వాళ్ళు. కుటుంబంలోని వాళ్ళు ఉద్యోగం చేసేవాళ్ళ కార్యాలయాలకు, దుకాణాలకు ఇతర పనులకు వెళుతూ ఇక్కడ వదిలి వెళుతుంటారు.దాదాపు అందరూ అటువంటే వాళ్ళే. పిల్లలు పాఠశాలలకు, కళాశాలలకు వెళుతుంటారు కదా. అందువల్ల వృద్ధులు ఒంటరిగా ఉండాల్సి వస్తుంది. ఆ వయసులో ఒంటరిగా ఉండడం మంచిదికాదని, ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే సహాయం కష్టం అవుతుందని భావించినట్టు ఉన్నారు. దీనితో నగర అధికారులు, పౌరులు అందరూ ఒక నిర్ణయానికి వచ్చి పెద్దలను, వృద్దులను ఇక్కడ వెళుతుంటారు. ఇప్పుడు ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా, అందరు వృద్ధులు, పెద్దలు ఒక కుటుంబమైపోయారు. ఇంటి నుంచి వచ్చేటప్పుడు అందరూ తమ తమ తిండిని తెచ్చుకుంటారు. గుంపులుగా కలిసి సామూహిక భోజనాలు చేస్తుంటారు. మేము ఈ కేంద్రం సందర్శించినప్పుడు ఐదారుగురు కలిసి భోజనం చేస్తున్నారు. అందరూ 60పై బడిన వారే. అయితే అందులో ఒకరు 30 ఏళ్ళ వయస్సు ఉన్న యువతి కూడా ఉంది. ఆమెను పలకరించినప్పుడు "మా నాయనమ్మను తీసుకొచ్చాను. మిగతా పెద్దలైన మహిళలతో మాట్లాడానిపించి వచ్చాను. మా నాయనమ్మకు ఈ కేంద్రం పవిత్ర దేవాలయం. ఇక్కడ వాళ్ళందరు కలిసి మెలిసి ఉంటుంటే, వాళ్ళు తమ వృద్ధాప్యాన్ని మరిచి పోతుంటారు "అంటూ సమాధానమిచ్చింది." ఒకవేళ ఏదైనా అనారోగ్యం ఏర్పడితే, అది తగ్గేదాకా రావడం కష్టం. అప్పుడు వాళ్ళు తెగ బాధ పడిపోతుంటారు. ఇక్కడికి వచ్చిన తమ శారీరక బాధలన్ని మరిచిపోతారు అని తన సమాధానాన్ని పొడిగించింది. ఇక్కడ మహిళలే కాదు. మగవాళ్ళు కూడా ఉన్నారు. ఒకాయన రిటైర్డ్ హెడ్‌మాస్టర్. ఆయన పిల్లలు అందరూ మంచి ఉద్యోగాలలో ఉన్నారు. అయినా ఆయనకు ఇదే సాంత్వన చేకూర్చే కేంద్రం. సేద తీరే సౌధం. ఇట్లా ఒక్కొక్కరు ఒక్కొక్క కథ చెపుతుంటే ఎంతో సంతోషమనిపించింది.

ఇక్కడ మరొక విషయం మననం చేసుకోవాలి. ఈ పార్క్‌లో ప్రభు త్వం తరపున కొం తమంది ఉద్యోగస్తు లు ఉంటారు. వీళ్ళందరి మీద ఒక కేర్‌టేక ర్ ఉంటారు. ఎవరికైనా అకస్మాత్తుగా ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే అందరూ ఒక దగ్గర చేరి ఉపశమన చర్యలు చేస్తారు. ఒకవేళ తక్ష ణం ఆసుపత్రికి తీసుకెళ్ళాల్సివస్తే అందుబాటులో అంబులెన్స్ సిద్ధంగా ఉంటుంది. అక్కడ నలుగురైదుగురు ఒక కుటుంబం కాదు.. వందల మంది ఒకే కుటుంబం. అక్కడ నిజంగా వసుధైక కుటుంబానికి అసలు అర్థం కనిపించింది.భూటాన్ దేశానికి చాలా దేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అన్ని సుందర ప్రదేశాలను చూడడం ఒక ఎత్తైతే, కింగ్ మెమోరియల్ పార్క్‌ను చూడడం మరోఎత్తు. ఇక్కడ ఎత్తైన కొండలు, లోతైన లోయలు మాత్రమే కాదు, అంతకన్న విశాలమైన హృదయాలు కనిపిస్తాయి. ఆ గుండెల సవ్వడి వినిపిస్తుంది. ఇటువంటి అరుదైన సాంప్రదాయం కలిగిన భూటాన్ ఒక బౌద్ధ దేశం. నూటికి 90 మంది బౌద్దాన్ని తమ ఆచరణ సాంప్రదాయంగా భావిస్తారు. గౌతమి బుద్దుని బోధనలు, గురు రింపో చే పద్మ సంభవ మార్గదర్శనం వారిని ఎల్లప్పుడు మంచి మనసులు కలిగిన గొప్ప మనుషులుగా నిలబెడుతున్నాయి. బౌద్ధంలో అన్ని విషయాలతో పాటు పిల్లలు, మహిళల, వృద్ధులు, గురువులకు ఒక ప్రత్యేక స్థాన మున్నది.

గౌతమ బుద్ధుడు జీవించిన కాలంలో మగధ రాజు ఆజాత శత్రువు తన సమీపంలోని వైశాలిని ఆక్రమించుకోవడానికి పథకాలు రచించాడు. అయితే దీని విషయమై గౌతమ బుద్ధుని అభిప్రాయం తెలుసుకోవడానకి తన మంత్రి వస్సకారను పంపిచాడు.అప్పుడు గౌతమి బుద్ధుడు తన శిష్యుడు ఆనందునితో ఈ విషయం సంభాషించాడు.

# పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి






సత్య మేవ జయతే బి మనూర్‌మనూర్ మండల కేంద్రంలోనీ రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కికరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా రిబ్బన్ కటింగ్ చేసి సన్న బియ్యం పథకన్నీ ప్రారంభించారు,అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి మరోకసరి రుజువైందనీ ఎమ్మెల్యే గారు అన్నారు,దేశంలో ఏ రాష్ట్రం కానీ ఏ పార్టీ గాని చేయని ఒక గొప్ప నిర్ణయం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎమ్మెల్యే గారు అన్నారు,పేద ప్రజల కష్టాలు తెలిసిన పార్టీగా పేదలకు ఏది అవసరం ఉందో తెలిసిన పార్టీగా పేదలకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీనే.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకటిగా నెరవేర్చుకుంటూ ఎంత కష్టమైనా పేద ప్రజల కోసం ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మాయ మాటలు చెప్పి టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేదని ఎమ్మెల్యే గారు అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల ఉన్నతాధికారులు, మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే






సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల 4 వ వార్డు భూమయ్య కాలనీలో ఈరోజు టియుఎఫ్ఐడీసి నిధుల ద్వారా 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు

గత నెలలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ చుట్టూ లింకు రోడ్డులను కలుపుతు ఖేడ్ పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని ఉద్దేశంతో ఈ రోడ్డులని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు మున్సిపల్ పట్టణంలో 20 కోట్ల నిధులతో ప్రతి ఒక్క కాలనీలో డ్రైనేజీ మురికి కాలువలు మరియు సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే అన్నారు ముందు ముందు కూడా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు గత ప్రభుత్వం మరియు గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని పలు కాలనీల రోడ్లు అద్వానంగా తయారయ్యాయని కేవలం బిఆర్ఎస్ నాయకుల కాలనీలలో మరియు వారి ఇండ్ల ముందలనే రోడ్లు వేసుకున్నారు అన్నారు కానీ మా ప్రభుత్వం మరియు నేను పార్టీలకు అతీతంగా ఏ కాలనీలో



సమస్యలు మరియు రోడ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో ముందుగా ఆ కాలనీలో డ్రైనేజీ కాలువలు మరియు రోడ్లను వేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు

స్వయంగా నేనే నారాయణఖేడ్ పట్టణం లో ప్రతి గల్లి గల్లి తిరిగి ఎ కాలనీలో అయితే సమస్య ఉందో తెలుసుకొని ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు అనంతరం కాలనీవాసులు ఎన్నో ఏండ్ల సమస్యను ఎప్పుడూ కూడా మా కాలని రోడ్డుకు నోచుకోని మా కలలనీ మా సమస్యని పరిష్కరించి రోడ్డును మరియు డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మాజీ కౌన్సిలర్లు నర్సింలు, హనుమా%శీ%డ్లు, రాజేష్ చౌహాన్, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, కట్టకింది సంజీవ రెడ్డి,శివకాంత్,సంగమేశ్ పాటిల్, కాలనీ పెద్దలు,ప్రజలు, తదితర నాయకులు పాల్గొన్నారు

# మండల మాజీ కో ఆప్షన్ సభ్యునికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



సత్య మేవ జయతే మనూర్‌మనూర్ మండల తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం గారి ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ రావు,ఫస్సి పటేల్,ముజీబ్రహమాన్,అజీమొద్దీన్,మాణిక్యం,ఇసాక్,%దీ%.రవి,మౌలానా,సోఫి,విట్టల్,మలిశం,ముజీబ్ తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి.




సత్యమేవ జయతే/హత్నూర:వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి ఉరివేసు8కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్ రాష్ట్రం బర్ధమాన్ జిల్లా టక్ పుక్కుర్ గ్రామానికి చెందిన బానేశ్వర్ ముర్ము (22) గత రెండు సంవత్సరాల నుండి హత్నూర మండలం బోరుపట్ల గ్రామ శివారులో కిరాయికి ఉంటూ అపటోరియా పరిశ్రమ యూనిట్ 1 లో పనిచేస్తున్నాడు. శుక్రవారం పరిశ్రమలో డ్యూటీ చేసుకొని రాత్రి ఇంటికి వచ్చి తన రూమ్ కి వెళ్ళాడు. మరుసటి రోజు శనివారం ఉదయం పక్క రూమ్ వాళ్ళు బానేశ్వర్ రూమ్ లోకి చూడగా ఫ్యానుకు టవల్తో ఉరివేసుకొని వేలాడుతూ ఉన్నాడు. బానేశ్వర్లు కిందికి తీసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ కలహాలతో మృతి చెంది ఉంటాడని తరచూ ఫోన్లో తన కుటుంబీకులతో చిరాకు పడుతూ మాట్లాడేవారని అన్నారు. మృతుని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

# ఏప్రిల్ 3 నాడు తాండూర్ పట్టణం లో జరిగే కేవీపీస్ జిల్లా వర్క్ షాప్ ని జయప్రదం చేయాలి .కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య....




సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.. తాండూర్: పట్టణం లో కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం చేయడానికి ఏప్రిల్ 3 న జరుగే కేవీపీఎస్ జిల్లా వర్క్ సమావేశానికి కేవీపీస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు గారు తాండూర్ కు రానున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తెలిపారు.మంగళవారం నాడు తాండూర్ పట్టణం లో కేవీపీఎస్ జిల్లా వర్క్ షాప్ కరపత్రం ని విడుదల చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికీ కుల వివక్ష అంటరానితనం కొనసాగడం మన దేశాన్ని దీనస్థితికి నిదర్శనమన్నారు

కులవివక్షను నిర్మూలించే బాధ్యత పాలకవర్గాలదే అయినప్పటికీ కులాలను సైతం తమ ఓటు బ్యాంకుగా వాడుకొని ఆ ప్రజలు అ నుభవిస్తున్న వివక్షను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు

కుల వివక్షను రూపుమాపడానికి పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో కేవీపీఎస్ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకులి సన్నద్ధమవుతుందన్నారు.ఈ పోరాటాలలో ప్రజలులి పౌర సమాజం పాల్గొని కుల వివక్ష లేని అంతిమంగా కులంలేనిసమాజం వైపు ప్రయాణించాలని ఉప్పలి మల్కయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్,తాంద్ర నరేష్, తాంద్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పంజాబ్‌కు రెండో గెలుపు







ఐపిఎల్‌లో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయం సాధించింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఓపెనర్ మార్‌క్రమ్ (28), నికోలస్ పూరన్ (44), అయూష్ బదోని (41), అబ్దుల్ సమద్ (27), డేవిడ్ మిల్లర్ (19) పరుగులు చేశారు. కింగ్స్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 16.2 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, నేహాల్ వధేరా అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. చెలరేగి ఆడిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 34 బంతుల్లోనే 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 69 పరుగులు చేశాడు. అయ్యర్ 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52, వధేరా 4 సిక్స్‌లు, 3 ఫోర్లతో 43 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు.ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ రెండో విజయం సాధించింది. తొలిపోరులో గుజరాత్ టైటన్స్‌కు షాకిచ్చిన పంజాబ్.. లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(52 నాటౌట్ : 34 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు), ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహాల్ వధేరా(43 నాటౌట్ : 25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) ధనాధన్ ఆడారు. వీరిద్దరి మెరుపులతో లక్నోపై 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది పంజాబ్. 16.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఏకపక్ష పోరులో లక్నోపై 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసి నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది పంజాబ్.%ఐపీఎల్ టైటిల్ వేటలో ఉన్న పంజాబ్ కింగ్స్ అదరగొడుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ సేన ఘన విజయం సొంతం చేసుకుంది. ఆల్‌రౌండ్ షోతో లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. 172 పరుగుల ఛేదనలో ఓపెనర్ ప్రియన్ష్ ఆర్య(8) త్వరగానే వెనుదిరిగినా.. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69) మరింత ధాటిగా ఆడాడు. పవర్ ప్లేలో 62-1తో పటిష్ట స్థితిలో నిలిచిన పంజాబ్ ఇన్నింగ్స్ మరింత వేగంగా సాగింది. అర్ధ శతకం తర్వాత ప్రభ్‌సిమ్రాన్ మరింత ధాటిగా ఆడాడు.ప్రభ్‌సిమ్రన్ 110 వద్ద ఔటయ్యాక కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు జత కలిసిన ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహల్ వధేరా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి లక్ష్యాన్ని మంచుముక్కలా కరిగించాడు. బిష్ణోయ్ వేసిన 14వ ఓవర్లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహల్ వధేరా 6,4, 6 తో 16 రన్స్ పిండుకున్నాడు. అవేశ్ ఖాన్ వేసిన తర్వాతి ఓవర్లో గేర్ మార్చిన శ్రేయాస్ 4, 6 బాదాడు. శార్దూల్ ఠాకూర్‌కు చుక్కలు చూపిస్తూ నేహల్ వరుసగా రెండుసార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపి జట్టు స్కోర్ 160 దాటించాడు. ఐదో బంతిని బౌండరీకి పంపగా స్కోర్ సమం అయింది. మరుసటి ఓవర్లో అయ్యర్ సిక్సర్‌తో అర్ధ శతకం సాధించి.. జట్టుకు 8 వికెట్ల విజయాన్ని అందించాడు.

హిట్టర్లతో నిండిన లక్నో సూపర్ జెయింట్స్ పెద్ద స్కోర్ చేయలేకపోయింది. పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్(3-43) విజృంభణతో ఆది నుంచి తడబడుతూ సాగింది. పవర్ ప్లేలోనే 3 కీలక వికెట్లు కోల్పోయిన జట్టును నికోలస్ పూరన్(44), ఆయుష్ బదొని(41)లు ఆదుకున్నారు. పంజాబ్ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొంటూ లక్నో స్కోర్‌బోర్డును ఉరికించారు. అర్ధ సెంచరీకి ముందు పూరన్ ఔటైనా.. అబ్దుల్ సమద్(27)తో కలిసి బదొని సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో, పంత్ సేన నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేయగలిగింది.





| No | Teams | P | W | L | T | NR | PTS | NRR |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Royal Challengers Bengaluru | 2 | 2 | 0 | 0 | 0 | 4 | +2.266 |
| 2 | Delhi Capitals | 2 | 2 | 0 | 0 | 0 | 4 | +1.320 |
| 3 | Lucknow Super Giants | 2 | 1 | 1 | 0 | 0 | 2 | +0.963 |
| 4 | Gujarat Titans | 2 | 1 | 1 | 0 | 0 | 2 | +0.625 |
| 5 | Punjab Kings | 1 | 1 | 0 | 0 | 0 | 2 | +0.550 |
| 6 | Mumbai Indians | 3 | 1 | 2 | 0 | 0 | 2 | +0.309 |
| 7 | Chennai Super Kings | 3 | 1 | 2 | 0 | 0 | 2 | -0.771 |
| 8 | Sunrisers Hyderabad | 3 | 1 | 2 | 0 | 0 | 2 | -0.871 |
| 9 | Rajasthan Royals | 3 | 1 | 2 | 0 | 0 | 2 | -1.112 |
| 10 | Kolkata Knight Riders | 3 | 1 | 2 | 0 | 0 | 2 | -1.428 |